జనవాహిణి
ప్రతిక్షణం ప్రజలపక్షం


## దాడిఫర్ కృష్ణ టీవీ5 అనిల్ పెజర్నలిస్టు ఫోటోగ్రా
## డీఎస్యుపై చర్యలు తీసుకోవాలి - ఎచేసిన వారి
## డిమాండ్ఎజిల్లా అధ్యక్షులు ఎస్.యండి.ర



నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 జనవాహిణి న్యూస్ :- అనంతపురం జిల్లా రాప్తాడు మండలం సిద్ధం సభ కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ పై రెచ్చిపోయిన వైసీపీ అల్లరి మూకలు దాడి. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ,ఒక్కసారిగా వందల మంది వైసీపీ అల్లరి మూకలు కృష్ణ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పోలీసుల సమక్షంలో ఇంత జరిగిన ఒక్కరు కూడా అడ్డుకోకపోవడం గమనార్హం. తీవ్రంగా గాయపడిన కృష్ణను అనంతపురం పావని ఆసుపత్రికి తరలింపు. ఈ సందర్భంగా పీడీఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్.యండి.రఫీ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ రాప్తాడు లో నిర్వహించిన సిద్ధం సభలో ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత నాలుగు సంవత్సరాలు కాలంలో జర్నలిస్టులపై అనేక రూపాల్లో దాడులు చేస్తూ వైసిపి కార్యకర్తలు వైసిపి నాయకులు రాజ్యాంగంలో ఉన్న స్వేచ్ఛ హక్కును పత్రికా స్వేచ్ఛను కుంగలో తొక్కేటువంటి ప్రయత్నం చేస్తున్నారు. ఎవరైనా ప్రభుత్వం చేస్తున్న తప్పుల్ని ఎత్తి చూపిన,చేస్తున్న తప్పులు గురించి మాట్లాడిన,స్వేచ్ఛగా వార్త రాసిన వారిపై వారి కుటుంబ సభ్యులపై దాడి చేయడం వైసిపి నాయకులకు ఆనవాయితీగా మారింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉన్న కవులు మేధావులు విద్యావేత్తలు పత్రిక విలేకరులు వివిధ రాజకీయ నాయకులు స్పందించి వాక్ స్వతంత్రం కోసం పోరాటం చేయాలని సందర్భంగా కోరడం జరిగింది. అదేవిధంగా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్యు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది,లేనిపక్షంలో రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది.

## వైసీపీ సిద్ధం సభలో ఏబియన్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం దారుణం... ఎపియుడబ్లుజె.




నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 జనవాహిణి న్యూస్ :- వైసీపీ సిద్ధం సభలో ఏబియన్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం దారుణమని ఎపియుడబ్లుజె నాయకులు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో సోమవారం ఎపియుడబ్లుజె నాయకులు శ్రీనివాస్ సెంటర్ యందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాంసుంధర్ లాల్,జిల్లా అధ్యక్షులు సూర్య మధు,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలం బాబు,కార్యదర్శి ఉస్మాన్ భాష,సీనియర్ పాత్రికేయులు జనార్దన్ రెడ్డి,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం రాప్తాడులో జరిగిన వైసీపీ సిద్ధం సభలో కవరేజ్ కు వెళ్లిన ఏబియన్ విలేఖరి (ఫోటోగ్రాఫర్) కృష్ణపై కొంతమంది వైసీపీ కార్యకర్తలు అమానుషంగా దాడి చేయడం దారుణమని,ఈ దాడి పత్రికా స్వేచ్ఛను కాల రాస్తుందని,చట్టాన్ని తమ చేతిలో తీసుకొని విలేకరిపై అమానుషంగా దాడి చేయడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వానికి,ప్రజలకి ఒక వారధి వలె ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేసే విలేకరులపై ఇలాంటి దాడులు చాలా దారుణమని,రాను రాను రాష్ట్రంలో విలేకరులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల జర్నలిస్టులపై (ఎలక్ట్రానిక్,పత్రికా మీడియా మిత్రులపై) దౌర్జన్యలు,దాడులు జరుగుతున్నాయని వీటిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వాటిని సమర్థిస్తుందని మండిపడ్డారు. వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా ఒక మీడియా అధిపతి అని,2019 ఎన్నికలలో ప్రింట్ %ు% ఎలక్ట్రానిక్ మిత్రులు ఎంతో కష్టపడే కదా వైసీపీ పార్టీని గెలిపించారని,ఆ విషయం వైసీపీ నాయకులు మర్చిపోయినట్టు ఉన్నారని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీల నాయకులకు,కార్యకర్తలకు పెద్ద పెద్ద ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియా యాజమాన్యాలపై ఏమైనా ఇబ్బందులు,అభ్యంతరాలుంటే ఆయా యాజమాన్యాలపై వారి ప్రతాపం చూపించుకోవాలి కానీ విలేఖరులపై దాడులు చేయడం దారుణమన్నారు. ఎవరి మీదనో ఉన్న కోపాన్ని,ద్వేషాన్ని రేక్కడితే కానీ డొక్కాడని వారిపై పొట్టకూటి కోసం,కుటుంబ పోషణ కోసం ఎంతో కొంత జీతం తీసుకుని మీడియా తరపున సమాజ మార్పు కోసం తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తున్న విలేకరులపై దాడి చేయడం చాలా అమానుషమని,కావున విలేకరులపై ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం,పోలీసు అధికారులు విలేకరులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి ఇన్చార్జ్మురళి,అనుములశ్రీనివాసులు,సాయి,ప్రదీప్,రాజశేఖర్, పరదేశి సుబ్బయ్య తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.




## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్



జనవాహిని ప్రతినిధి :- రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని పెద్ద మంగళారం గ్రామంలోని రంజాన్ మాసంలో గ్రామ ముస్లిం ప్రజలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్. పండ్లతో ఉపవాసం విడిపించి, భోజనం ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు మాట్లాడుతూ మాకు ప్రతి యేటా రామకృష్ణ గౌడ్ మాకు ఇఫ్తార్ విందు ఇస్తారు అన్ని చెప్పారు. అలాగే అల్లా రామకృష్ణ గౌడ్ కుటుంబాన్ని సంతోషంగా ఉండాలి అని దీవిస్తాడని తెలిపారు.అనంతరం రామకృష్ణ గౌడ్ మరియు వారి కుటుంబం సుఖ శాంతులతో సంతోషంగా ఉండాలని ప్రార్థన చేసారు.అన్ని అతని ఎల్లపుడు అల్లా భగవంతుడు చల్లగా చూస్తాడు అన్ని తెలుపుతూ. మాకు ఎంత రాత్రి అయినా మాకు ఎలాంటి సమస్య వచ్చిన మా ముందు ఉంటూ మమ్ములను ధైర్యంపరుస్తూ అండగా ఉంటూ ఎంతో ఆదుకున్న మహానుభావుడు అన్ని సంతోషంగా చెప్పారు. అలాగే రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఈ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాసం దీక్షతో ఎంతో పవిత్రంగా ఉంటూ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ వాలు వాలా కుటుంబాలు సంతోషంగా ఉండాలని కోరారు.ఈ రంజాన్ ఇఫ్తార్ లో పెద్ద మంగళారం గ్రామస్థులు అయినా మాజీ వార్డ్ నెంబర్ సురేష్ మరియు బాల్వంత్ గౌడ్ అలాగే ముస్లిం సోదరులు ఎండీ. అక్బన్, యూసుఫ్, జీల్లాల్, అన్ను, ఎండీ ఖలీల్ హైమాత్, ఎండీ, అస్మాత్ ఖాన్, నిజ్జాముద్దీన్, మీరజాద్ అలీమ్, ఎండీ ఫీరోజ్ తధితులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసిన నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- తుక్కుగూడలో జరిగిన జనజాతర సభ సక్సెస్ లో కలిసికట్టుగా ముందుకు కదిలి మెదక్ పార్లమెంటు తరపున జన సమీకరణ చేసి విజయవంతం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ఆదివారం మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సభ విజయవంతానికి కలిసి పనిచేసిన నీలం మధు ను ముఖ్యమంత్రి రేవంత్ అభినందించారు.సభను విజయవంతం చేసిన స్ఫూర్తితో ప్రజలలోకి వెళ్లాలని సూచించారు. అందరి నాయకులతో ఐక్యంగా కలిసి ముందుకు వెళ్లి పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

## సింధు భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన బిజెపి నాయకులు




- భారీ ఎండల నేపథ్యంలో బాటసారిలకు దప్పి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు

పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- జిన్నారం మండలం కేంద్రంలో చలివేంద్ర కేంద్రం మెదక్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘునందన్ యొక్క ఆజ్ఞ మేరకు సింధు భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి నాయకత్వంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి విచ్చేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో చాలామంది ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంలో తాగునీరు చాలా ఇబ్బంది ఉండడం వల్ల సింధు భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ సేవన్ అందించడం చాలా ఆనందకరం ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. సింధు భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు సేవలు కల్పిస్తామని. ఈ యొక్క ఫౌండేషన్ ప్రజలకు సువర్ణఅవకాశం అని కొత్త కాపు జగన్ రెడ్డి తెలియజేయడం జరిగింది.

## రామాంజనేయులు (ముదిరాజ్) బలవన్మరణానికి కారకుడైన అన్నసారం కృష్ణారెడ్డి ఏని వెంటనే అరెస్టు చేయాలి



- బాధితుల పై పెట్టిన కౌంటర్ కేసులను వెంటనే ఎత్తివేయాలి.

జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఏప్రిల్ 06 :- మహబూబ్ నగర్ జిల్లా, గండీడ్ మండలం, పగిడ్యాల గ్రామానికి చెందిన బంటు రామాంజనేయులు ముదిరాజ్ 19 సం.లు మార్చ్ నెల పదో తారీఖున గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసి ఈరోజు 05-04-2024న కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే చక్రవర్తి,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈరపాగ గోవిందు,సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరపాగ సైదమ్మ, అంబేద్కర్ సంఘం నాయకులు గౌరగళ్ళ కృష్ణ, తెలంగాణ సామాజిక ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు తలారి నరేష్, తదితరులు పగిడ్యాల గ్రామంలో ఉన్న బాధితులను పరామర్శించి నిజా నిజాలు తెలుసుకోవడం జరిగింది.వారు చెప్పిన వివరాల ప్రకారం రామాంజనేయులు గత మూడు సంవత్సరాలుగా అన్నాసారం కృష్ణారెడ్డి బోరు బండి పై కొంతజీతానికి ఉన్నాడు. మార్చ్ నెలలో రామాంజనేయులు డీజిల్ దొంగతనం చేశాడనే ఆరోపణ మోపి ఆ నేరాన్ని ఒప్పుకోవాలని అన్నసారం కృష్ణారెడ్డి, మన్నెపు రెడ్డిలు తీవ్రంగా వేధించడంతో మనోవేదనకు గురై గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.రామాంజనేయులు బలవన్మరణాన్ని తట్టుకోలేక కోపొద్రిక్తులైన గ్రామ యువకులు,బంధువులు ఆయన శవాన్ని నిందితుని ఇంటిముందు పెట్టి నిరసన తెలియజేశారు. దీన్ని సాకుగా తీసుకొని బాధిత కుటుంబ సభ్యులు మరియు గ్రామ యువకులు 11 మందిపై మహమదాబాద్ పోలీస్ స్టేషన్ లో కౌంటర్ కేసులు నమోదు చేశారు. రామాంజనేయులు గత మూడు సంవత్సరాలు కృష్ణారెడ్డి దగ్గర పనిచేసిన కాలానికి సరిపోయిన జీతం డబ్బులు చెల్లించలేదు.అంతేకాకుండా ఆయన పై ఉన్నటువంటి మూడు ఎకరాల పట్టా భూమిపై బ్యాంకులో పంట రుణం కింద వచ్చిన రూ. 1,50,000 మరియు జీతం డబ్బులు మొత్తం సుమారు నాలుగు లక్షలకు పైగా రూపాయలు కూడా కృష్ణారెడ్డి తనవద్దనే ఇవ్వకుండా ఉంచుకున్నాడు. ఈ మొత్తం డబ్బులను ఎగ్గొట్టడానికి రామాంజనేయులు ను దొంగతనం నెపంతో తీవ్రంగా వేధించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ డబ్బులను ఎగ్గొట్టడానికి కృష్ణారెడ్డి ఒక పథకం ప్రకారం రామాంజనేయులను తీవ్ర వేధింపులకు గురిచేసి ఆత్మహత్యకు పురిగోల్పారని బాధితులు వాపోతున్నారు.కృష్ణారెడ్డి తనను తాను ఆర్థిక దోపిడి నుండి కాపాడుకోవడానికి రామాంజనేయులుపై డీజిల్ దొంగతనం నెపాన్ని మోపడంతో ఆ అప్రతిష్ఠ ను తట్టుకోలేక తీవ్ర మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్నాడు.కనుక రామాంజనేయులు బలవన్మరణానికి కారకుడైన అన్నసారం కృష్ణారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.అదేవిధంగా బాధితులపై పెట్టిన కౌంటర్ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాం.స్థానిక ఎం.ఎల్.ఏ బాధితులను కలిసి పరామర్శించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.బాధిత కుటుంబానికి 25 లక్షల రూ.ల నష్టపరిహారాన్ని,ఒక ఇల్లు ను మంజూరు చేయాలి.ఈ నిజనిర్ధారణ బృందంలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈరపాగ గోవిందు, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఎర్ర మోహనకృష్ణ , వికారాబాద్ జిల్లా కో కన్వీనర్ కె కిష్టప్ప, మహిళా సంఘం నాయకులు చందన, బాధిత కుటుంబ సభ్యులు బంటు వెంకటమ్మ , రామంజమ్మ , శ్రీనివాస్, %వీజ్ాష% నీరటి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జామియా మసీద్ లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాటా శ్రీనివాస్ గౌడ్



పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- హిందూ ముస్లిం సోదర భావానికి ప్రతీకైన పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా జిన్నారం మండలం ఖాజిపల్లి గ్రామంలోని జామియా మసీద్ లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి వాహబ్ మరియు రాహూఫ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై ఉపవాస దీక్షలు విరమించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి కౌన్సిలర్ చంద్రారెడ్డి జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ భారీ ఎత్తున ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



